

ఫిబ్రవరి 11న లోక్ అదాలత్

ప్రజాశక్తి - తణుకురూరల్

ఫిబ్రవరి 11న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తణుకు 4వ అదనపు జిల్లా జడ్జి పి.అన్నపూర్ణ తెలిపారు. శుక్రవారం తణుకు కోర్టు ఆవరణలో న్యాయమూర్తి పి.అన్నపూర్ణ అధ్యక్షతన పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ ఫిబ్రవరి 11న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేయడానికి పోలీసులు కృషి చేయాలన్నారు. సంవత్సరాల తరబడి ఉన్న చిన్న చిన్న తగాదాలను సమన్వయంతో ఇరువురు సత్వరమే పరిష్కరించుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌లో కక్షిదారులు సమస్యలు పరిష్కరించడం ద్వారా సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి కె.కృష్ణసత్యలత, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.బాబు, ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఎవి.నాగరాజు, స్పెషల్ మెజిస్ట్రేట్ పివిఎస్.చిరంజీవిరావు, బార్ అసోసియేషన్ కార్యదర్శి వి.సుధాకరరావు పాల్గొన్నారు.

సై.. సై.. నై.. నై..!





ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

'కోడిపందేలు నిర్వహించాలంటే భయపడేలా చర్యలుండాలి. పందేలు నిర్వహించేవారితోపాటు పాల్గొనే వారిపైనా కఠిన చర్యలు తప్పవు. ఆర్డీఓ కార్యాలయంలో 24 గంటలు పని చేసేలా కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేస్తాం' అంటూ ఇటీవల ఉన్నతాధికారులు హెచ్చరికలు చేశారు. ఇవన్నీ తమకు మామూలే అంటూ పందెంరాయుళ్లు కొట్టిపారేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఒక్కటే. ప్రతియేటా కోడి పందేలను అడ్డుకుంటామంటూ జిల్లా కలెక్టర్, ఎస్పి నుంచి డివిజన్, మండల స్థాయి అధికారుల వరకూ ప్రకటనలు గుప్పించడం మినహా అడ్డుకట్ట వేసిన పరిస్థితి లేకపోవడమే. కోడిపందేలకు అడ్డుకట్ట వేస్తున్నట్లు పెద్దఎత్తున ప్రచారం చేయడం, బరులు ధ్వంసం చేస్తున్నట్లు హడావుడి చేయడం మినహా పందేలు పండుగ మూడు రోజులు అడ్డుకట్ట పడిన పరిస్థితి ఇప్పటి వరకూ లేదు. కోడిపందేలను నిరోధించాలంటూ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలిచ్చినప్పటికీ దాన్ని అమలు చేసిన దాఖలాల్లేవే చెప్పాలి. గతేడాది పండుగ మూడు రోజులు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 400కుపైగా బరుల్లో యథేచ్ఛగా కోడిపందేలు సాగాయి. అన్ని ప్రసార మాధ్యమాల్లోనూ ఇవి ప్రముఖంగా కావడంతోపాటు ప్రసారమయ్యాయి. వేలుపాటే ఎంఎల్‌ఏలే కోడిపందేలను ప్రారంభించడం గమనార్హం. ఇదంతా బహిరంగంగానే సాగినా పండుగ మూడు రోజులూ ఏ ఒక్క అధికారీ అటువైపు చూసిన దాఖలాలు లేవు. కోడి పందేలను అడ్డుకున్నదీ లేదు.

కోడిపందేలకు పందెంరాయుళ్లు సిద్ధం

కఠిన చర్యలు తప్పవని జిల్లా ఉన్నతాధికారుల హెచ్చరికలు

ఇదంతా మామూలే అంటున్న పందెంరాయుళ్లు

గతేడాది ఉమ్మడి జిల్లాలో 400కు పైగా బరుల్లో పందేల జోరు

ఈ ఏడాదైనా కోర్టు ఆదేశాలను అమలు చేస్తారా?

జాతరను తలపిస్తున్న బరులు

పండుగ మూడు రోజులు కోడిపందేల వద్ద జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలు అన్నీఇన్నీ కావు. గుండాట, మూడు ముక్కలాట, మద్యం అమ్మకాలు ఇలా అనేక చట్టవ్యతిరేక చర్యలు సాగుతున్నాయి. గతేడాది కోడిపందేల ముసుగులో దాదాపు జిల్లాలో రూ.200 కోట్లకుపైగా పందేల రూపంలో చేతులు మారినట్లు అంచనా. ప్రధాన రహదారుల పక్కనే పందేల జోరు సాగింది. బరుల ప్రాంతాల్లో జాతరను తలపించాయి. కిలోమీటర్ల మేర కారులు, మోటార్ సైకిళ్ల బారులు తీరాయి. రాత్రి పగలు తేడా లేకుండా ఫ్లడ్‌లైట్ల వెలుగులో కోడిపందేలు సాగాయి. అయినప్పటికీ మండల కమిటీలుగాని, డివిజన్, జిల్లా అధికారులుగాని అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాల్లేవు. ప్రస్తుతం అధికారులు చేస్తున్న హెచ్చరికలు సైతం ఆదేశాలకు చెందినవే అన్నట్లు పందెంరాయుళ్లు మాట్లాడుతున్నారు. పందేలకు ఆకర్షితులై ప్రతియేటా అనేక మంది సామాన్య ప్రజానీకం తమ జేబులు గుల్ల చేసుకుంటున్నారు. పొలాలకు పెట్టుబడి కోసం తెచ్చిన సొమ్ము, ఇంట్లో పండుగ ఖర్చుల కోసం దాచుకున్న డబ్బు, బంగారం తాకట్టు పెట్టి మరీ పందేల్లో పోగొట్టుకుంటున్నారు. పందేలను అడ్డుకోవాలని హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ ఇస్తున్న అనధికార ఆదేశాలతో జిల్లాలో పండుగ మూడు రోజులు యథేచ్ఛగా కోడిపందేలు సాగిపోతున్నాయి. దీంతో ఈసారీ ప్రకటనలకే పరిమితమవుతారా..కోడి పందేలను అడ్డుకుంటారా అనే చర్చ జనాల్లో పెద్దఎత్తున సాగుతోంది.

పందేల ఏర్పాట్లకు రెడీ

కోడి పందేల ఏర్పాట్లకు సంబంధించిన నిర్వాహకులు ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేసుకుంటున్నారు. వివిధ రాష్ట్రాల, జిల్లాలకు చెందిన పందెంరాయుళ్లకు ఆహ్వానాలు వెళ్లిపోయాయి. పట్టణాల్లో హోటల్ రూములను ముందుగానే బుక్ చేసుకుంటున్నారు. ఎక్కడ పందేలు నిర్వహించాలో స్థల ఎంపికలు కూడా జరిగిపోయాయి. మామూళ్ల ఎవరికి ఎంతివ్వాలో నిర్వాహకులు ఇప్పటికే సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. పందెం రాయుళ్ల కోసం ఆన్‌లైన్ బుకింగ్‌లు ఇప్పటికే మొదలయ్యాయి. కొన్ని బరుల వద్ద అతిథులకు అవసరమైన సౌకర్యాలూ సిద్ధం అవుతున్నాయి. దీన్నిబట్టి చూస్తే పందేలకు ఎటువంటి ఆటంకాలు ఉండవని పందెంరాయుళ్లు ఎంత ధీమాగా ఉన్నారో వేరే చెప్పనక్కర్లేదు. అధికారులు ప్రకటనలకు, హెచ్చరికలకు పరిమితం కాకుండా చేతల్లో పందేలను అడ్డుకుని చూపించాలని జనం కోరుతున్నారు. క్షేత్రస్థాయిలో ఆ పండుగ మూడు రోజులు ఏం జరుగుతుందో మరికొద్ది రోజుల్లో వేచిచూడాల్సిందే.

ప్రేమోన్మాది పైశాచికం

అర్ధరాత్రి యువతిపై, అడ్డుకోబోయిన తల్లి, సోదరిపైనా చాకుతో దాడి

తీవ్ర గాయాలపాలైన ముగ్గురు ఏలూరు తరలింపు

నిందితుడు కళ్యాణ్ కుమార్ అరెస్టు

బాధితులకు మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ పరామర్శ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ప్రేమోన్మాదులు పెట్రేగిపోతున్నారు.. ప్రేమించకుంటే చంపడానికి కూడా వెనుకాడటం లేదు.. తనను ప్రేమించలేదని యువతిపై దాడిచేయడమే గాక అడ్డొచ్చిన ఆమె తల్లి, చెల్లిపైనా దాడి చేశాడు ఆ ఉన్మాది. ఈ ఘటన తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలు గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.



నిందితుడు కళ్యాణ్‌కుమార్



గాయపడిన మాణిక్యం

దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. కొండ్రుప్రోలుకు చెందిన బుడిగిన వెంకటేష్ (ఏడుకొండలు), భార్య భాగ్యలక్ష్మి, కుమారుడు జాన్‌ఏసు, కుమార్తెలు మాణిక్యం, వెంకటలక్ష్మి ఉన్నారు. వెంకటేష్ తనకున్న రెండెకరాల భూమిని సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నాడు. అయితే మాణిక్యం తాడేపల్లిగూడెంలోని ఓ ప్రయివేటు కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకుని ప్రస్తుతం ఇంటి వద్దే ఉంటోంది. అదే గ్రామానికి చెందిన రాజులపాటి కొండలరావు కుమారుడు రాజులపాటి కళ్యాణ్ కుమార్ (27) రాడ్డు బెండింగ్ పని చేస్తుంటాడు. అతను తరచూ మాణిక్యాన్ని వెంబడిస్తూ తనను ప్రేమించమని వేధించేవాడు. ఈ విషయాన్ని మాణిక్యం తండ్రి వెంకటేష్‌కు తెలిపింది. దీంతో వెంకటేష్ కళ్యాణ్‌కుమార్‌కు ఫోన్ చేసి మందలించాడు. ఈ నేపథ్యంలో కళ్యాణ్‌కుమార్ మాణిక్యంపై కక్ష పెంచుకొని వెంకటేష్‌కు చెందిన గడ్డివామిని తగలబెట్టాడు. దీంతో కొన్ని రోజులుగా పొలం వద్దే వెంకటేష్ తన కుమారుడు జాన్‌తో కలిసి పడుకుంటున్నాడు. ఇదే అదునుగా చేసుకుని గురువారం రాత్రి 12:30 గంటలకు కళ్యాణ్ మాణిక్యం ఇంటి పక్కనే ఉన్న బుర్రే వెంకట్రావు డాబాపై నుంచి మాణిక్యం ఇంట్లోకి వెళ్లాడు. ఈ క్రమంలో కరెంటు సరఫరా ఆపేసి సీసీ కెమెరాలను ధ్వంసం చేశాడు. కరెంటు పోవడం, మాణిక్యం కుటుంబానికి తోడుగా పడుకున్న అదే గ్రామానికి చెందిన భయ్యే దేశమ్మ కాలకృత్యాలు తీర్చుకునేందుకు బయటకు వచ్చింది. ఆమెకు తోడుగా మాణిక్యం, తల్లి, సోదరి బయటకు వచ్చారు. దీంతో ఒక్కసారిగా కళ్యాణ్ చాకుతో మాణిక్యంపై దాడి చేశాడు. ఆమె కేకలు వేయడంతో వెంటనే వచ్చి అడ్డుకున్న మాణిక్యం తల్లి, చెల్లిని కూడా కళ్యాణ్ గాయపర్చాడు. వారు గట్టిగా అరవడంతో నిందితుడు పరారయ్యాడు. స్థానికులు తీవ్ర గాయాల పాలైన వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని రూరల్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

నిందితుడు అరెస్టు

కొండ్రుప్రోలులో మాణిక్యంపై కత్తితో దాడికి పాల్పడిన నిందితుడు రాజులపాటి కళ్యాణ్‌కుమార్‌ను శుక్రవారం సాయంత్రం రూరల్ పోలీసులు ఎల్.అగ్రహారం సమీపంలో అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్‌పి రవిప్రకాష్ తెలిపారు. దర్యాప్తు అనంతరం నిందితుడిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

ఆసుపత్రిలో బాధిత కుటుంబానికి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ పరామర్శ

ఏలూరు: తాడేపల్లిగూడెం మండలం కొండ్రుప్రోలులో ప్రేమోన్మాది దాడి దురదృష్టకరమని మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు. శుక్రవారం ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబాన్ని వాసిరెడ్డి పద్మ పరామర్శించారు. తన ప్రేమను అంగీకరించలేదనే అక్కసుతో మాణిక్యంతోపాటు, ఆమె తల్లి, సోదరిపై విచక్షణారహితంగా అదే గ్రామానికి చెందిన గాజులపాటి కళ్యాణ్ దాడి చేయడాన్ని పద్మ ఖండించారు. దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. ఈ విషయంపై పశ్చిమ గోదావరి జిల్లా ఎస్‌పితో ఫోన్లో మాట్లాడారు. అతనిపై హత్యాయత్నం కింద కేసు పెట్టడంతోపాటు రౌడీషీట్ కూడా తెరవాలని సూచించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, మహిళా కమిషన్ అండగా ఉంటుందన్నారు. యువతి దవడ, మెడ తదితర భాగాల్లో తీవ్ర గాయాలయ్యాయని, బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తామని తెలిపారు. ప్రేమపేరుతో యువతలను ఎవరైనా వేధించినా దిశా యాప్, మహిళా పోలీసులు, వాలంటీర్ల దృష్టికి తీసుకురావాలన్నారు. ఆమె వెంట మహిళా కమీషన్ సభ్యురాలు బూసి వినీత, ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ్ కుమార్, ఏలూరు డిఎస్‌పి పైడేశ్వరరావు, ఐసిడిఎస్ పీడీ పద్మావతి, ఎస్ఐలు ఎన్.శ్రీనివాసరావు ఉన్నారు.



బాధితురాలిని పరామర్శిస్తున్న వాసిరెడ్డి పద్మ

ఆదర్శప్రాయులు అన్నే వెంకటేశ్వరరావు

సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

ప్రజాశక్తి - భీమవరం

ఆదర్శప్రాయులు, అమరజీవి, స్వాతంత్ర్య సమరయోధుడు అన్నే వెంకటేశ్వరరావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం తెలిపారు. మెంటేవారితోటలోని సుందరయ్య భవనం వద్ద వెంకటేశ్వరరావు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బలరాం మాట్లాడుతూ జిల్లాలో సీనియర్ నాయకులు, ఏలూరు తాలూకా, ఇతర ప్రాంతాల్లో సిపిఎం నిర్మాత, రైతు, వ్యవసాయ కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలో ప్రధాన పాత్ర పోషించిన వ్యక్తి అన్నే వెంకటేశ్వరరావు అని కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధుల్లో వెంకటేశ్వరరావు ఒకరని తెలిపారు. ఆయన జీవిత భాగస్వామి అన్నే అనసూయమ్మ కూడా జిల్లాలో మహిళా ఉద్యమాన్ని నిర్మించడంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. వీరిరువురూ ఆదర్శదంపతులు, మచ్చలేని నాయకులుగా, నిస్వార్థంగా జీవించారని గుర్తుచేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నిర్మించడంలో ప్రధాన పాత్ర పోషించారన్నారని కొనియాడారు. కొల్లేరు ప్రజల సమస్యల పరిష్కారంలో, ఏలూరు తాలూకాలో భూ ఉద్యమాన్ని నిర్మించడంలో కీలక భూమికను పోషించారని చెప్పారు. వారి ఉద్యమం ఫలితంగానే వేలాది మంది పేదలు భూములు పొందారన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు పేదలకు భూములను పంచడం మానేసి అనేక ఉద్యమాల ఫలితంగా పేద కుటుంబాలు సాధించుకున్న భూములను ప్రభుత్వం లాక్కోవాలని ఆలోచన చేస్తోందని, ఇది దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఇదే గనక జరిగితే పేదలందరినీ ఐక్యంచేసి వారి ఆశయాలతో పెద్ద ఎత్తున మరో భూ పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి గోపాలన్, బి.వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యులు కె.రాజా రామ్మోహన్ రాయ్, జక్కంశెట్టి సత్యనారాయణ, డి.పెద్దిరాజు, కార్యకర్తలు చెల్లబోయిన వెంకటేశ్వరరావు, ఆంజనేయులు, రత్నకుమారి పాల్గొన్నారు.



అన్నే వెంకటేశ్వరరావు చిత్రపటానికి జోహార్లు అర్పిస్తున్న సిపిఎం నేతలు

పెంటపాడు : మహనీయులు అన్నే వెంకటేశ్వరరావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల బాబురావు తెలిపారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం వద్ద అన్నే వెంకటేశ్వరరావు వర్ధంతి సభ జరిగింది. ముందుగా వెంకటేశ్వరరావు చిత్రపటానికి బాబూరావు పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అన్నే వెంకటేశ్వరరావు చిన్నతనం నుండి అనేక ఉద్యమాల్లో, పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. 16 సంవత్సరాల వయసులో గాంధీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారని తెలిపారు. అనేక పోరాటాల్లో ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కొని 12 సంవత్సరాల పాటు జైలు జీవితం గడిపారని తెలిపారు. ఆయన నిరాడంబర జీవితాన్ని గడిపారని, ఎప్పుడూ సైకిల్ మీద ప్రయాణం చేసే వారిని తెలిపారు. పుచ్చలపల్లి సుందరయ్య అడుగుజాడల్లో నడిచారని చెప్పారు. వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమాల్లో, రైతాంగ ఉద్యమాల్లో అనేకమంది కార్యకర్తలను తయారు చేశారని, వేలాది ఎకరాల భూమిని పేద కుటుంబాలకు పంచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరుపు రంగారావు, సిపిఎం మండల కార్యదర్శి చిర్ల పుల్లారెడ్డి, బంకురు నాగేశ్వరరావు పెనగంటి దుర్గ, యండ్రపు కృష్ణ, అడపా ఆంజనేయులు, పిల్ల సూరి. భేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నేతలు

జిఓ 1ని రద్దు చేయాలి : సిపిఎం

ప్రకాశం చౌక్ సెంటర్లో జిఓ కాపీలను చింపేసి నిరసన

ప్రజాశక్తి - భీమవరం

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఓ 1ని తక్షణం రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. స్థానిక ప్రకాశంచౌక్ సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో జిఓ కాపీలను చించేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ ర్యాలీలు, రోడ్ షోలు, సభలని నిషేధిస్తూ నిరంకుశమైన జిఓ 1ని తీసుకొచ్చిందని విమర్శించారు. దీన్ని రాష్ట్ర ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాల్సి ఉందన్నారు. ఈ జిఓ ప్రజల గొంతుని, హక్కుని నొక్కేదిగా ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కును రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం తుంగలోకి తొక్కిందని విమర్శించారు. ఇది నిరంకుశమైన చర్య అని తెలిపారు. ఇలాంటి నిరంకుశ జిఓలను తీసుకురావడమంటే ముఖ్యమంత్రి భయపడుతున్నట్లుగా ఉందని తెలిపారు. ఒకవైపు కేంద్రం, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై వీపరీతమైన భారాలను వేస్తున్నాయన్నారు. వాటిని నిరసిస్తూ నిరసనలు జరుగుతున్నాయని, ప్రజల్లో ఆగ్రహావేశాలు పెరుగుతున్నాయని వాటి గొంతు నొక్కాలని కపటబుద్ధితో ఈ జిఓను తీసుకొచ్చారని తెలిపారు. ఇటువంటి జిఓలను తెచ్చి ప్రజల గొంతు నొక్కాలని చూస్తే పెద్ద ఎత్తున సిపిఎం, వామపక్షాలు, ప్రజాసంఘాలు ఆందోళన చేపడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, బి.వాసుదేవరావు, డి.కళ్యాణి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.వైకుంఠరావు, జె.సత్యనారాయణ నాయకులు ఎం.ఆంజనేయులు, చెల్లబోయిన సత్యనారాయణ, నాగు, కలిపిండి సత్యనారాయణ, బంగారు వరలక్ష్మి పాల్గొన్నారు.



భీమవరం : జిఓ కాపీలను చించేస్తున్న సిపిఎం నేతలు

యలమంచిలి : జిఓ 1ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం చించినాడ జాతీయ రహదారిపై జిఓ కాపీని దహనం చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, సిపిఎం జిల్లా నాయకులు బాతిరెడ్డి జార్జి, దేవ సుధాకర్, ఐద్వా నాయకులు సరిపల్లి జయప్రభ, కానేటి ప్రియాంక, డివైఎఫ్ఐ నాయకులు తెన్నేటి స్టాలిన్, ఆకుమర్తి శ్రీనివాస్ మురాల రాజేష్, పల్లేరు వెంకటస్వామి పాల్గొన్నారు.

ఆచంట : రాష్ట్ర ప్రభుత్వం సభలు, సమావేశాలు రోడ్‌షోలు పెట్టకూడదంటూ జిఓ తీసుకురావడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం అయోధ్యలంకలో బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లతో టిడిపి మండల అధ్యక్షులు కేతా మీరయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పితాని మాట్లాడుతూ తక్షణం జిఓ 1ని ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చీకటి జిఓలను తీసుకొచ్చి విపక్షాలను భయపెట్టే ప్రయత్నం వైసిపి చేస్తోందన్నారు. టిడిపికి పూర్వ వైభవం రానుందని తెలిపారు. అనంతరం వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కర పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, జెడ్‌పిటిసి ఉప్పలపాటి సురేష్‌బాబు, నాయకులు బీరా నరసింహమూర్తి, తమ్మినీడి ప్రసాద్ పాల్గొన్నారు.

తణుకురూరల్ : ఈ నెల ఎనిమిదో తేదీన జిఓ 1పై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి తెలిపారు. శుక్రవారం తణుకు బార్ అసోసియేషన్ హాల్‌లో ఐలు కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.రాజగోపాల్ మాట్లాడారు. జిఓ 1 రాజ్యాంగం ప్రకారం చెల్లదన్నారు. ఈ జిఓ ప్రకారం అధికారాలన్నీ పోలీస్ వ్యవస్థకు అప్పజెప్పడం ప్రజల హక్కులను హరించడమేనని అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాలో రౌండ్‌టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలను చేపట్టి ప్రభుత్వం జిఓ 1ని ఉపసంహరించే వరకూ పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా నాయకులు కౌరు వెంకటేశ్వర్లు, డి.అప్పారావు, పురుషోత్తం, రాజేంద్రబాబు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు : ఎస్‌పి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

సంక్రాంతి పండుగ అంటే కోడిపందేల పండుగ కాదని, ఎక్కడైనా పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి రవిప్రకాష్ అన్నారు. శుక్రవారం అనాకోడేరు, తోకతిప్ప, లోసరి, యనమదుర్రు, తాడేరు, కొవ్వాడ అన్నవరం, గ్రామాల్లో కోడి పందేలు నిర్వహించే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూదం, గుండాట అలాగే సంఘ విద్రోహ కార్యకలాపాలకు సంబంధించి క్రీడలు నిర్వహించే పండుగ కాదని, హిందూ సాంప్రదాయంలో అందరికీ ఇష్టమైన అతి పెద్ద పండుగ సంక్రాంతి అని తెలిపారు. ఈ పండుగను కుటుంబ సమేతంగా నిర్వహించుకోవాలని, ఎవరైనా ఎక్కడైనా కోడిపందేలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కోడిపందేలు బరులు లీజుకు ఇచ్చిన యజమానులకు కౌన్సెలింగ్‌తోపాటు నోటీసులు జారీ చేశామని తెలిపారు. కోడి పందేలు నిర్వహించే వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలను కోడిపందేలు, జూదం, గుండాట వంటి క్రీడల జోలికి పోకుండా తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. కోడిపందేలు ఆడి ఎంతోమంది కష్టపడి సంపాదించిన ధనాన్ని పోగొట్టుకుంటున్నారని తెలిపారు. సంక్రాంతి సంక్రాంతి సందర్భంగా వాలీబాల్, క్రికెట్, ఫుట్‌బాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ వంటి ఆటలు ఆడుకోవాలని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే జైలు పాలవుతారని తెలిపారు. రూరల్ మండలాల ప్రజలు పోలీస్ అధికారులకు సహకరించాలన్నారు. ఎక్కడైనా కోడిపందేలు నిర్వహిస్తే సంబంధిత పోలీసు అధికారులకు తెలియజేయాలని కోరారు. ఎప్పటికప్పుడు రూరల్ సిఐ సిహెచ్ నాగప్రసాద్, ఎస్ఐ అప్పలరాజు, సిబ్బంది అందుబాటులో ఉంటారని, వారికి నిర్భయంగా సమాచారం అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కోడిపందేల బరుల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్‌పి

మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి - భీమవరం

ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి.మహేశ్వరరావు తెలిపారు. స్థానిక కలెక్టరేట్లో ఆరోగ్యశాఖ కార్యకలాపాలపై రివ్యూ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రధానంగా గర్భిణులు, 5 సంవత్సరాల్లోపు పిల్లలకు ఇవ్వాల్సిన వ్యాధి నిరోధక టీకాలు మొదలగు వాటిపైన ఎఎన్ఎంల వారీగా రివ్యూ చేశారు. ఈ సందర్భంగా మహేశ్వరరావు మాట్లాడారు. గర్భిణులు, శిశువులకు సేవల శాతం తక్కువగా ఉందని, లక్ష్యాలు సాధించాలని సూచించారు. శిశు మరణాలు తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఆరోగ్య శాఖలో అమలు చేస్తున్న వైద్య సేవల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఉన్నతాధికారులు సుభాలక్ష్మి, సగుణరాజు రామన్, కీర్తికిరణ్ పాల్గొన్నారు.

ఉండి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఫ్యామిలీ ఫిజీషియన్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డి.మహేశ్వరరావు సూచించారు. శుక్రవారం ఉండి పిహెచ్‌సిని మహేశ్వరరావు సందర్శించారు. అనంతరం నరసింగరాజపుర అగ్రహారంలో నిర్వహించిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో పాల్గొని రోగులకు పలు సూచనలిచ్చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేసే వైద్య పరీక్షలు ఇక్కడ నిర్వహించబడతాయని తెలిపారు. గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్ పి.ధర్మతేజ, డాక్టర్ నరసరాజు, సిహెచ్ఒ కృష్ణ కుమార్, ఎఎన్ఎం ఎ.విజయలక్ష్మి పాల్గొన్నారు.

లక్ష్మణేశ్వరంలో గడపగడపకూ మన ప్రభుత్వం

నరసాపురం టౌన్: జగన్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం శుక్రవారం లక్ష్మణేశ్వరం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పాల్గొని గ్రామస్తులకు మూడున్నర ఏళ్ల కాలంలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మైలాబత్తుల సోనీ, వైస్ ఎంపిపి ఉంగరాల రమేష్ నాయుడు, జెడ్‌పిటిసి బొక్క రాధాకృష్ణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

12 నుంచి ఎంఎల్‌ఎ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

పాలకొల్లు : ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకూ ఎంఎల్‌ఎ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ధర్మరావు ఫౌండేషన్ ఛైర్మన్ నిమ్మల రామానాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8 నుంచి 14వ తేదీ వరకూ పాలకొల్లు నియోజకవర్గస్థాయి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 8న పాలకొల్లు పట్టణ స్థాయి, 9న యలమంచిలి మండలం, 10న పాలకొల్లు రూరల్ మండలం, 11న పోడూరు మండల స్థాయిలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14న ప్రధానంగా ముగ్గులు నిర్వహించి ప్రతి సంవత్సరం వలే సంక్రాంతి సంబరాలు బిఆర్‌ఎంబి హైస్కూల్లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు

ఈత పోటీల్లో మోక్షితకు పతకాలు

ప్రజాశక్తి - వీరవాసరం

తిరుపతిలో నిర్వహించిన ఈతల పోటీల్లో పెర్కిపాలెం గ్రామానికి చెందిన కోరశిఖ మోక్షిత మరో రెండు రజిత పతకాలు సాధించింది. ఈ నెల 3వ తేదీన తిరుపతిలో శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్విమ్మింగ్ పూల్ వద్ద 66వ రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ 2022-23 పోటీల్లో ఆమె ఈ ఘనత సాధించంది. దీంతో మోక్షిత త్వరలో ఢిల్లీలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 విభాగంలో పాల్గొన్న మోక్షిత 50 మీటర్లు, 100 మీటర్ల బెస్ట్ స్ట్రోక్ విభాగంలో రజిత పతకాలు సాధించింది.కోచ్ సిహెచ్ఎస్ఎస్.వర్మ వల్తే తాను ఈతల పోటీల్లో పతకాలు సాధిస్తున్నట్లు మోక్షిత తెలిపింది. ఆమెకు వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ గొలగాని సత్యనారాయణ, గ్రామ సర్పంచి కందుల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచి కోరశిఖ పెద్దిరాజు, గ్రామపెద్దలు అభినందనలు తెలిపారు.



తిరుపతిలో పతకాలు అందుకున్న మోక్షిత

విచక్షణా రహితంగా పురుగుమందులు వాడొద్దు

ప్రజాశక్తి - పెనుమంట్ర

దాళ్వా సాగులో విచక్షణా రహితంగా పురుగుమందులు వాడొద్దని జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు తెలిపారు. మార్టేరు వ్యవసాయ పరిశోధన సంస్థలో శుక్రవారం డివిజన్ స్థాయిలో వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు విచక్షణగా రహితంగా రసాయనాలు పిచికారీ చేస్తే పంటలో మిత్ర పురుగులు చనిపోతాయన్నారు. అలాగే పంటకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు. అంతే కాకుండా పర్యావరణ పరిరక్షణ, భూసారాన్ని పెంచడం వల్ల రైతు నాణ్యమైన పంట పొంది అందరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జల వనరుల కేంద్ర (డిఆర్‌సి) జి.కళాభారతి, పెంటపాడు ఎఒ కె.పార్ధసారథి, పెనుమంట్ర ఎఒ మద్దాల జయదుర్గమాధురి పాల్గొన్నారు.



పారిశుధ్య పనులు చేయిస్తున్న సచివాలయ కార్యదర్శి ప్రసాద్

నెలమూరులో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - పెనుమంట్ర

సంక్రాంతి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలో పారిశుధ్య పనులు మెరుగుపరుస్తున్నట్లు నెలమూరు సచివాలయ కార్యదర్శి జొన్నకోటి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం గ్రామంలోని కాపుల రామాలయం, రాజుల వీధి, ప్రయోగ పాఠశాల ఆవరణ ఏరియా, ఆంజనేయ స్వామి గుడి ఏరియా, ఎస్‌సి ఏరియాతోపాటు మెయిన్ రోడ్డులో చెత్తాచెదారాన్ని తొలగించే పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచి కుచ్చర్లపాటి మంగతాయారు మాట్లాడుతూ సంక్రాంతికి ముందస్తు జాగ్రత్తగా గ్రామంలో పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు తెలిపారు. రోజుకో ప్రాంతంలో పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

'ఓ చిట్టి ప్రేమ కథ'కు బెస్ట్ షార్ట్‌ఫిల్మ్ అవార్డు

ప్రజాశక్తి - ఉండి

శ్రీవెంకట రమణ ఆర్ట్ క్రియేషన్స్, శ్రీవిజయ దుర్గ ఆర్ట్స్ థియేటర్ బ్యానర్‌పై నిర్మించిన 'ఓ చిట్టి ప్రేమ కథ' విశాఖ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ షార్ట్ ఫిలిమ్ అవార్డు గెలుచుకుందని నిర్మాతలు ముదునూరి శివరామరాజు, జి.పాండురంగారావు, టి.విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ ఫిల్మ్ ఫెస్టివల్ అసోసియేషన్ సినీ పాటల రచయిత జాలాది కుమార్తె జాలాది విజయ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ముఖ్య అతిథిగా ఒకప్పటి హీరో నర్సింహరాజు హాజరైనట్లు చెప్పారు. ఈ చిత్రంలో ప్రముఖ సినీ, టీవీ, రంగస్థల కళాకారులు నటించారు. హీరో హీరోయిన్‌లుగా విశాల్, భవ్యశ్రీ నటించారు. ఈ చిత్రానికి ఉత్తమ పురస్కారం వచ్చిందని నటుడు, దర్శకుడు జెడి చక్రవర్తి, డైలాగ్ కింగ్ సాయికుమార్, హీరో కృష్ణుడు అభినందనలు తెలిపినట్లు నిర్మాతలు తెలిపారు.

'జోగయ్య వల్ల కాపులకు ఒరిగిందేమీ లేదు'

ప్రజాశక్తి - మొగల్తూరు

మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్య కాపు సామాజిక వర్గానికి ఒరగబెట్టిందేమీ లేదని వైసిపి మండల సమన్వయ కమిటీ సభ్యుడు మోటుపల్లి రామ భాస్కరరావు విమర్శించారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాపులను ఉద్ధరిస్తున్నామని రిజర్వేషన్ పేరుతో అంత్యకాల సమయంలో ఆమరణ దీక్ష చేపట్టి సంఘీయులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తన దీక్ష ద్వారా జరిగే పరిణామాలతో ఆవేశ పూరితంగా తమ సంఘీయులు, యువత తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ప్రజలకు, సంఘీయులకు మార్గదర్శకుడిగా ఉండాల్సిన జోగయ్య యువతను పక్కదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు తన్నీడి గిరి, కొతపల్లి సూరిబాబు, లక్కు బాలాజీ పాల్గొన్నారు.

జాన్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కాళ్ల

జువ్వలపాలెం గ్రామానికి 25 సంవత్సరాలుగా పారిశుధ్య సేవలందించిన మాసిపోగుల జాన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం వైసిపి నాయకులు జాన్ కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం ఉపసర్పంచి కటారి లక్ష్మీపతిరాజు తన వంతు సహాయంగా ఇచ్చిన రూ.10 వేలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు గుబ్బం జార్జి బెన్నర్, పంచాయతీ వార్డు సభ్యులు బోధనపు కన్నయ్య, కత్తుల చిన్న పాల్గొన్నారు.

ఘనంగా సత్యనారాయణమూర్తి జయంతి

ప్రజాశక్తి - పాలకొల్లు

ఎస్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల వ్యవస్థాపకులు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి 123వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణ మూర్తి విగ్రహానికికళాశాల ప్రిన్సిపల్ టి.రాజరాజేశ్వరి, మాజీ ఎంఎల్ఎ బాబ్జి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్వాతంత్ర సమరయోధులు, దానశీలి అద్దేపల్లి సత్యనారాయణమూర్తి 123వ జయంతి సందర్భంగా ధర్మారావు ఫౌండేషన్ తరపున పాలకొల్లు మాజీ ఎంఎల్ఎ బాబ్జి అన్నా క్యాంటీన్‌ను శుక్రవారం పాలకొల్లులో ప్రారంభించారు. కార్యక్రమంలో టిడిపి, బిజెపి, ఛాంబర్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

మోటార్ సైకిళ్ల దొంగలకు ఏడాది జైలు

ప్రజాశక్తి - వీరవాసరం

మండలంలోని పంజావేమవరంలో మోటార్ సైకిల్స్ దొంగతనం చేసిన వారిపై నేరం రుజువు కావడంతో ఒక సంవత్సరం జైలు శిక్ష పడినట్లు ఎస్ఐ రమేష్ శుక్రవారం తెలిపారు. వీరవాసరం మండలానికి చెందిన గాడ శ్రీలక్ష్మీవెంకటచైతన్య, దైవాల మోహన్, ఇళ్ల మహేష్, ఇంటి మణికృష్ణ, మేడిది సత్యదుర్గప్రసాద్‌లు మోటార్ సైకిల్ దొంగతనానికి పాల్పడ్డారు. వీరిని అరెస్టు చేసి కోర్టులో విచారణ చేపట్టగా నేరం రుజువు కావడంతో మేజిస్ట్రేట్ ఎ.పవన్‌కుమార్ నిందితులకు ఒక సంవత్సరం జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ తెలిపారు. నేరాన్ని రుజువు చేయడంలో హెడ్ కానిస్టేబుల్ జె.శ్రీనివాస్, కానిస్టేబుల్ పి.నానిబాబుల సహకారం అందించారని ఎస్ఐ తెలిపారు.

నాయీ బ్రాహ్మణులకు అండగా ఉంటా : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

నాయీ బ్రాహ్మణులకు తమ ప్రభుత్వం అండగా ఉందని ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు ఎంఎల్ఎను కలిసి తమ కమ్యూనిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ముందుగా ఎంఎల్ఎ గ్రంథి శ్రీనివాస్ నూతన కమిటీని అభినందించి మాట్లాడారు. సంఘం అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులుగా మల్లు వలస రఘుబాబు, ఉపాధ్యక్షులుగా మల్లువలస మావుళ్లు, వ్యాపాడ పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శిగా తురువాల దుర్గాప్రసాద్, సహాయ కార్యదర్శిగా సారిక దుర్గారావు, తుంపాల నరేష్ కుమార్, కోశాధికారిగా గూడవలస ఏసు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తుంపాల సత్తిబాబు పాల్గొన్నారు.

జోగయ్యకు పలువురి నేతల పరామర్శ

ప్రజాశక్తి - కాళ్ల

రాష్ట్ర కాపు సంక్షేమ సేన అధ్యక్షులు చేగొండి హరిరామ జోగయ్యను ఉండి నియోజకవర్గ జనసేన నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హరిరామ జోగయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కాపు రిజర్వేషన్, జనసేన పార్టీని ఏవిధంగా బలోపేతం చేయాలనే విషయాలపై, కాపు సంక్షేమ సేన ద్వారా చేయాల్సిన కార్యక్రమాలు దిశా నిర్దేశం చేశారని జనసేన మండల అధ్యక్షులు ఏరుబండి రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా హరిరామ జోగయ్యను సత్కరించారు. జోగయ్యను పరామర్శించిన వారిలో ఉండి నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ పసుపులేటి వెంకటరమణ, కాపు సంక్షేమ సేన ఆకివీడు మండల అధ్యక్షులు చిరంజీవి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు

రైతులు ఇ-పంట నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి - ఆకివీడు

దాళ్వా సాగు నేపథ్యంలో రైతులు ఇ-పంట నమోదు చేయించుకోవాలని వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు సూచించారు. మండల వ్యవసాయ అధికారి ఎంఆర్‌పి.ప్రియాంక శుక్రవారం కోళ్లపర్రులో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) ద్వారా పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడిఎ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి రైతూ వరిలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. ఎరువులు, పురుగు మందులు అధికంగా వినియోగించొద్దన్నారు. మండల వ్యవసాయ అధికారి ప్రియాంక మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ శాఖ సహాయకురాలు శిరీష, రైతులు పాల్గొన్నారు.

ఎస్‌కెఎస్‌డి విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి - తణుకు రూరల్

ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ ఖో-ఖో(ఉమెన్) ఇంటర్ కాలేజియేట్ కమ్ యూనివర్సిటీ సెలక్షన్స్ ఈ నెల ఐదో తేదీన ఎవిఎస్‌డి గవర్నమెంట్ కాలేజ్ ఫర్ ఉమెన్(అటానమస్) కాకినాడలో జరిగాయని, అందులో ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాల విద్యార్థినులు తృతీయ స్థానాన్ని గెలుచుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ కరుటూరి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ తరపున జనవరి 27వ తేదీ నుంచి 29వ తేదీ వరకు శివాజీ యూనివర్సిటీ, కొల్హాపూర్‌లో జరిగే సౌత్‌జోన్ ఖో-ఖో ఇంటర్ యూనివర్సిటీ పోటీల్లో కళాశాల విద్యార్థినులు పి.రమ్య, ఎల్.కుసుమ పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులను కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ చిట్టూరి సత్యఉషారాణి, జాయింట్ సెక్రటరీ చిట్టూరి వెంకటకృష్ణారావు, పరిపాలనాధికారి డి.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ లెఫ్టనెంట్ యు.లక్ష్మీసుందరీబాయ్, ఫిజికల్ డైరెక్టర్ ఎం.రత్నకుమారి అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

జూద క్రీడలు ఆడితే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి - పాలకోడేరు

సంక్రాంతి పండుగ నేపథ్యంలో సంస్కృతీ సాంప్రదాయాల ముసుగులో జూద క్రీడలు ఆడితే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సిహెచ్ రామచంద్రరావు హెచ్చరించారు. పాలకోడేరు సచివాలయ ఆవరణలో జూద క్రీడలు వద్దు.. సంప్రదాయాలు ముద్దు అంశంపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామచంద్రరావు మాట్లాడుతూ తెలుగు ప్రజలకు సంక్రాంతి పండుగ అంటే ఎంతో మమకారమన్నారు. ఈ ముసుగులో కోడిపందేలు, జూద క్రీడలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ఎవరైనా కోడిపందేలు నిర్వహించినా, ఆడినా సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ షేక్ హుస్సేన్, ఆర్ఐ నాగభూషణరావు పాల్గొన్నారు.

కంచిపట్టు చీరల షోరూం ప్రారంభం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

భీమవరంలో ముగ్ధ కంచి పట్టు చీరల షోరూంను శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల వస్త్రాలంకరణ ఒక సంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమంలో షోరూం ఎమ్‌డి వంగపల్లి శశి భవాని, సందీప్ సాంబరి, రీజనల్ మేనేజర్ నవీన్, పవన్‌కుమార్, డిసిసిబి ఛైర్మన్ పివిఎల్.నరసింహరాజు, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, తోట బోగయ్య, నల్లం రాంబాబు, తటవర్తి కృష్ణబాబు పాల్గొన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - కాళ్ల

మండలంలోని పెదఅమిరం గ్రామంలో అభ్యాస్ ది గ్లోబల్ స్కూల్ సంక్రాంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు, భోగి పళ్లు, సంక్రాంతి ముగ్గులు, చిన్నారుల విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు గాలిపటాలు ఎగరవేశారు. ముగ్గులపోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలు అహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం :మండలంలోని పెద్ద తాడేపల్లి భారతీయ విద్యాభవన్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీ రంగనాథరాజు ఆధ్వర్యంలో ఈ సంబరాలు నిర్వహించారు.

వైసిపి విధానాలతో ప్రజలు విలవిల : టిడిపి

ప్రజాశక్తి - పెనుగొండ

వైసిపి పాలన విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిడిపి ఆచంట నియోజకవర్గ సమన్వయ కమిటీ మెంబర్, ఉండవల్లి సత్యనారాయణ (చిన్ని) అన్నారు. మండలంలోని సిద్ధాంతం గ్రామంలో శుక్రవారం ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైసిపి ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ ఆర్గనైజింగ్ సెక్రటరీ ర్యాలి సాయిబాబు, చింతపల్లి జేమ్స్, కడలి సత్యనారాయణ పాల్గొన్నారు.

బిసి మహాసభ పాలకొల్లు నియోజకవర్గ కన్వీనర్‌గా రాధాకృష్ణ

ప్రజాశక్తి - పోడూరు

జాతీయ బిసి మహాసభ పాలకొల్లు నియోజకవర్గ కన్వీనర్‌గా పోడూరు మండలం జిన్నూరు గ్రామానికి చెందిన చింతపల్లి రాధాకృష్ణని నియమించినట్లు జాతీయ బిసి మహాసభ జిల్లా అధ్యక్షులు అల్లాడ సూర్యభాస్కరరావు తెలిపారు. ఈ మేరకు జిన్నూరులో శుక్రవారం రాధాకష్ణ నియామక పత్రం అందుకున్నారు.

మొగల్తూరులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి - మొగల్తూరు

ప్రస్తుత ప్రభుత్వ పాలన సామాన్యుడు బతకడానికి అవరోధంగా మారిందని టిడిపి మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు విమర్శించారు. శుక్రవారం మొగల్తూరులో రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి వైసిపి అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపికి ప్రజాదరణ పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కత్తిమండ ముత్యాలరావు, మామిడిశెట్టి సత్యనారాయణ, బస్వాని ఏడుకొండలు, బళ్ల శ్రీను పాల్గొన్నారు.

సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

మహాసభల ఆహ్వాన సంఘం

భీమవరం :సిఐటియు 16వ రాష్ట్ర మహాసభలకు సహకరించిన వారందరికీ మహాసభ ఆహ్వాన సంఘం కృతజ్ఞతలు తెలియజేసింది. సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆహ్వాన సంఘం ముఖ్య నాయకుల సమావేశం ఆహ్వాన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జెఎన్‌వి గోపాలన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాజా రామ్మోహన్ రాయ్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు జయప్రదంగా జరిగాయన్నారు. జనవరి 1న సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమై రెండో తేదీన 20 వేల మందితో భారీ బహిరంగ సభ జరిగిందని, కేరళ పరిశ్రమల శాఖా మంత్రి పి.రాజీవ్ ముఖ్యవక్తగా హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ మహాసభలు విజయవంతం కావడానికి వివిధ రూపాల్లో అనేకమంది సహాయ సహకారాలు అందించారని, వారికి ఆహ్వాన సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఆహ్వాన సంఘం కోశాధికారి బి.వాసుదేవరావు, కార్యదర్శులు డి.కళ్యాణి, అల్లూరి అరుణ్, ఎం.ఆంజనేయులు పాల్గొన్నారు.

పాలకొల్లులో డ్రైడే

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

పాలకొల్లులో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి గుమ్మాకు పెద్దిరాజు మాట్లాడుతూ దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి ఎం.కృష్ణవేణి, ఎఎన్ఎం టి.అనిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హెల్మెట్‌ధారణపై అవగాహన

ప్రజాశక్తి - ఉండి

ఉండి పెద్ద వంతెన సెంటర్‌లో శుక్రవారం సాయంత్రం వాహనదారులకు హెల్మెట్‌ధారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గంగాధరరావు మాట్లాడుతూ హెల్మెట్ వాడడంలో నిర్లక్ష్యం వహిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అందరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రజా శ్రేయస్సు కోసమే తాము పని చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, పోలీసు వారికి సహకరించాలని కోరారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

మండలంలోని కొత్తగా పెన్షన్లు మంజూరైన వారికి జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ శుక్రవారం పంపిణీ చేశారు. దగ్గులూరు, శివదేవుని చిక్కాల, బల్లిపాడు, పాలమూరు, లంకలకోడేరులో జరిగిన పెన్షన్ కార్యక్రమాల్లో పాల్గొని 58 మందికి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకొల్లు మండలంలో కొత్తగా 370 మందికి పెన్షన్లు మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్టూరి కనకలక్ష్మి, ఏడుకొండలు, జెడ్‌పిటిసి నడపన గోవిందరాజులునాయుడు, సర్పంచి ఇందిరా దేవిగోపిరాజు, శివదేవుని చిక్కాల సర్పంచి దిడ్ల మణివజ్రం, ఎంపిటిసి మేడిది స్వర్ణ పాల్గొన్నారు.

పేరు మార్పు

నేను, కల్లి వెంకట నాగ శ్రీనివాస్, తండ్రి శ్రీ రంగనాయకులు (లేటు), డి.నెం.6-4-9/ఎ పాతూరు, తాడేపల్లిగూడెం, పశ్చిమగోదావరి జిల్లా, ఇందుమూలంగా తెలియజేయుట ఏమనగా నా భార్య **ఆధార్ కార్డు మరియు ఓటరు ఐడి** లో నా భార్య పేరు **కల్లి ఎస్.వి.వి.పి.పి దేవి** అని నమోదు చేయబడింది. కానీ నా పాస్‌పోర్ట్ **(A993910)**లో పొరపాటున నా భార్య పేరు **శ్రీ దేవి కల్లి** అని నమోదు చేయబడింది. దయచేసి నా భార్య అసలు పేరు **కల్లి ఎస్.వి.వి.పి.పి దేవి** అని గమనించండి.

దస్తావేజు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, తణుకు మండలం, వేల్పూరు గ్రామం, ప్రస్తుతం అత్తిలి మండలం, కె.సముద్రపుగట్టు గ్రామం కాపురస్తులు సరిపల్లి సరోజిని, W/o. అబ్బులు అను నేను తెలియజేయునది ఏమనగా, ది. 14-12-2022 సం॥ తేదీన నాకు చెందిన పొలం యొక్క దస్తావేజు ఒరిజినల్ దస్తావేజు నెం. 7473/2004 ఆఫ్ SRO, తణుకు జిరాక్స్ తీసుకొనుటకు అత్తిలి సెంటర్ నందు జిరాక్స్ తీసుకుని మరలా యింటికి వెళ్తున్న సమయంలో మార్గ మధ్యలో సదరు ఒరిజినల్ దస్తావేజు పడిపోయినది. చుట్టుప్రక్కల వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికినచో క్రింది చిరునామాకు అందజేయగలరు.

ఇట్లు: సరిపల్లి సరోజిని
W/o. అబ్బులు, డో.నెం. 1-120
కె.సముద్రపు గట్టు, అత్తిలి మండలం

In the Court of the Principal Junior Civil Judge, Tanuku
O.S. 564/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Tanuku ***...Plaintiff***
Vs
Thonta Bhavani and Other ***...Defendants***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. తొంట భవాని, S/o. సూర్యనారాయణ, హిందువు, స్త్రీ, 34 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. వేముల ఉష, D/o. గంగాధరరావు, హిందువు, స్త్రీ, 37 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 10-1-2023 తేదీన ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku

In the Court of the Prl. Senior Civil Judge, Eluru, W.G.Dist.,
E.P. No. 19/2020 in O.S. No. 446/2017

Between:
Damsetti Gangadhar Rao ***...DHR/Plaintiff***
Vs
Ch.Suvarna Gangavani & 2 Others ***...JDR/Defendant***

పై నంబరు గ్రంధములో డిక్రీ బాకీ వసూలు నిమిత్తం షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టులో కోర్టు వారు **ది. 20-01-20223 తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** బహిరంగముగా వేలం వేయుదురు. కావలసినవారు సదరు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును.

Schedule filed behalf of the DHR/Plaintiff
West Godavari Dist., Eluru SRO, Eluru Mandal, Eluru Municipal Corporation, Old 10/EP Ward, Now 4th Division, T.S. No. 16, Assignment No. 1075017338, D.No. 11-7-4, an extent 100 Sq.feet covered with RCC building with in the following boundaries.
EAST: Raja Street.
NORTH: Ghanta Venkateswara Rao house Site.
WEST: V.Pydaiah house Site.
SOUTH: Raja Street.
Value of the Property Rs. 15,10,000/- approximately
Ameena Value Rs. 25,00,000/-

Eluru
05-01-2023
T.S.SARMA, Advocate
Eluru, Cell: 9440183248

ప్రకటన
మహారాజశ్రీ తణుకు 1st అడిషనలు జూనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
E.P. No. 50/2022
O.S. No. 60/2009

Between:
DHR/ వాది: విప్పర్తి ప్రభాకరరావు
AND
JDR's/ప్రతివాద్లు:
1) పీతల చిన నరసింహమూర్తి, S/o. నరసింహమూర్తి, 63 సం॥లు, సా॥ మార్టేరు, పెనుమంట్ర మండలము, తణుకు JCJ.
2) శోడగిరి భీముడు, S/o. పుల్లయ్య, 63 సం॥లు, సా॥ మార్టేరు, పెనుమంట్ర మండలం, తణుకు JCJ.

పై నెంబరు వారంటు గ్రంధము నందు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము మీకు ఎన్నిసార్లు Rule 22 నోటీసులు పంపిననూ అమలు జరుగని కారణముగా Substitute of Service ద్వారా అమలు జరుగు నిమిత్తము ది. 27-1-2023 సం॥రం తేదీనకు వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(By Order)
SAMSON MERIPO
Advocate for DHR

In the Court of the Principal Senior Civil Judge, Eluru, W.G.Dist.,
E.P. 38/2019, O.S. 361/2016

Between:
Penumarthi Suresh (died) and Others ***...DHR***
Vs
Smt. Tupakula Adi Sri Mahalakshmi ***...JDR***

పై నెంబర్ గ్రంధములో JDR స్వాధీన హక్కు భుక్తములో ఉన్న ఈ దిగువ EP Schedule ఆస్తిని **ది. 23-1-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట బహిరంగముగా వేలము వేయబడును. కావున వేలము పాటలో పాల్గొనేవారు తమ ఆధారు కార్డుతో ఉదయం 10.30 ని॥లకు వచ్చి వేలములో పాల్గొన వలసిందిగా కోర్టు వారు ఆర్డరు ప్రకారము ఇందు మూలంగా తెలియజేయడమైనది.

SCHEDULE
West Godavari District, Eluru Sub-Division, Eluru mandal, Eluru Corporation, Narasimharao Pet, 2nd Division, T.S. No. 464 an extent of 89 sq.yards out of 300 sq.yards of vacant site bounded by:
EAST: Joint right of 19.25 feet to T.Adi Sri Mahalakshmi and Anamala Pakeer Rani. **SOUTH:** Compound wall of P.Hari Babu 41 feet. **WEST:** Municipal Road 18-75 feet. **NORTH:** Anamala Pakeer Rani 43.8 feet.
DHR Value: Rs. 4,00,000/-
Ameena Value: Rs. 40,05,000/-

P.B.NARASIMHA MURTHY
Advocate, Eluru, Cell: 9848143125

వేలం ప్రకటన
మహారాజశ్రీ అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు వారి కోర్టులో
E.P.No.29/2021
in O.S.No.115/2016

Between:
Sanati Ramesh ***...Decree Holder /వాది***
AND
Puli Dhana lakshmi
...Judgement Debtor /ప్రతివాది

పై నెంబరు గ్రంధములో డిక్రీ హోల్డర్, డిక్రీ బాకీ వసూలు నిమిత్తం, ఈ క్రింది ప్రతివాది ఉదహరించిన E.P. షెడ్యూలు దాఖలా స్థిరాస్తి JDR యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములు గల స్థిరాస్తి అయి ఉన్నది. ఈ స్థిరాస్తిని కోర్టు వారు **ది. 23-01-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై ఉదహరించిన కోర్టులో బహిరంగ వేలం వేయుదురు.** కాబట్టి యావన్మంది వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు ఆస్తి వివరములు
West Godavari District, Eluru Sub Registry, Eluru Mandal, Jalipudi Gram Panchayat and Village, R.S.No. 294/1 an extent of Ac.0.63 cents or 0.255 Hectors of Zeroit wet land which is with in the follow- ing boundaries.
East: Canal leading from the land of Puli Nageswara Rao, ***South:*** The land of Gogu Veera bhadrayya, ***West:*** Land of Puli Srinivasa Rao, ***North:*** Irrigation Bode.
D.H.R. Value : Rs. 12,00,000/-
Amina Value: Rs. 6,00,000/-
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

T.JAGAN MOHAN,
Advocate, Eluru.
Cell:82475 33188

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No. 540/2019 in
O.S.No. 119/2017

బిట్వీన్:
వలవల రామక్రిష్ణారావు ***...పిటీషనరు /వాది***
అండ్
గుండా జయప్రకాష్ నాయుడు వగైరా ***...రెస్పాండెంట్లు /ప్రతివాద్లు***

19వ రెస్పాండెంటు:
యాతం వరలక్ష్మి, భర్త: చంద్రరావు, 45 సం॥లు, హిందు, స్త్రీ, వ్యాపారం, పి.పి.రోడ్డు, వీరవాసరం గ్రామం, వీరవాసరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, బి.ఎస్.సి.జె.కోర్టు.
పిటీషనరు / వాది తరుపున దాఖలు చేసిన పత్రికా ప్రకటన

పై నెంబరు పిటీషనులో పిటీషనరు /వాది పలుమార్లు కోర్టు ద్వారా, రిజిష్టరు పోస్టు ద్వారా మీకు నోటీసు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా నిరాకరించినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా నోటీసు ప్రకారం అమలు చేయటమైనది. కావున పై కోర్టు వారి ఎదుట **ది.31-01-2023 ఉదయం గం॥10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా గ్రంథంలో మీ సమాధానం తెలియజేయవలెను.** లేని ఎడల మీపై శ్రీ కోర్టు వారు పరోక్షముగా ఉత్తర్వులు జారీ చేసి తీర్మానము చేయుదురు అని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.
(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ఇవ్వటమైనది)

కోటి వెంకట్రామయ్య
భీమవరం, అడ్వకేట్, కాళ్ళ.
05-01-23. సెల్: 98493 56865

మహారాజశ్రీ ఏలూరు ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఏలూరు
E.P. 15/2020 in O.S. 290/2017

Between:
నాగుబిల్లి వరలక్ష్మి ***...DHR***
AND
పరసా రాటాలు ***...JDR***

వేలం ప్రకటన

పై నెంబరు E.P. లో ఈదిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని **ది. 23-1-2023వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై నెంబరు కోర్టులో వేలం వేయబడును. ఆసక్తి కలవారు పై కోర్టులో పై తేదీన ఉదయం 10.30 ని॥లకు ఆధారు కార్డు మరియు 1/4వంతు వేలం మొత్తంతో సహా హాజరు అయి పాల్గొనవచ్చును.

ఆస్తి వివరములు: ఏలూరు జిల్లా, ఏలూరు SRO, పెదవేగి మండలం, జగన్నాధపురం గ్రామములో R.S. No. 138/4 లో Ac. 1.69 సెంట్ల భూమికి హద్దులు.

Item No.1:
తూర్పు: లంకపల్లి వెంకటేశ్వరరావు భూమి.
పడమర: లంకపల్లి వెంకట నారాయణ భూమి.
ఉత్తరం: లంకపల్లి రంగయ్య భూమి.
దక్షిణం: డొంక.

Item No.2:
తూర్పు: డొంక.
పడమర: లంకపల్లి వెంకటేశ్వరరావు భూమి.
ఉత్తరం: లంకపల్లి వెంకటరమణ భూమి.
దక్షిణం: లంకపల్లి వెంకటేశ్వరరావు భూమి.

DHR విలువ: రూ. 6,50,000/-
అమీనా విలువ: రూ. 12,00,000/-

B.V.APPA RAO
B.KUMAR
Eluru
Dt.3-1-2023
Advocates for DHR
Eluru

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ.నెం. 562/2022 మరియు
ఓ.ఎస్.నెం. 24/2017
ఐ.ఏ.నెం. 563/2022 మరియు
ఓ.ఎస్.నెం. 24/2017
ఐ.ఏ.నెం. 567/2022
ఐ.ఏ.నెం. 564/2022
ఐ.ఏ.నెం. 565/2022 మరియు
ఐ.ఏ.నెం. 656/2022
ఐ.ఏ.నెం. 361/2021

వాది: గూడూరి వెంకట లక్ష్మి
ప్రతివాదులు:
1) పాలా క్రిష్ణమూర్తి (డైడ్)
2) పాలా శ్రీనివాస్
3) పాలా లక్ష్మి సరోజిని
4) పెచ్చెట్టి సీతా రత్నం
5) బొక్కా తులసమ్మ
6) కుక్కల ఆది లక్ష్మి
(చనిపోయిన 1వ రెస్పాండెంటుకి ముఖ్య వారసులు 4 నుంచి 6 రెస్పాండెంట్స్ అయి ఉన్నారు)

వాది తరపున దాఖలు చేసుకున్న పేపరు ప్రకటన

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది /1వ రెస్పాండెంటు చనిపోయిన దర్మిలా 4 టు 6 ప్రతివాదులను ముఖ్య వారసులుగా చేర్చమని పిటీషను దాఖలు చేసిన మీదట శ్రీకోర్టు వారు 4వ రెస్పాండెంటు మరియు 5వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని పర్యాయములు పై నెంబరు దావాలో హాజరు నిమిత్తం నోటీసులు/ దావా సమన్లు పంపించిననూ మీరు తీసుకొనకుండా తప్పించుకొనుచున్నందున కోర్టు వారు పై నెంబరు దావాలో 4వ, 5వ ప్రతివాదులైన మీ హాజరు నిమిత్తం ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసులు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. పై నెంబరు దావా **ది. 18-01-2023వ తేదీన వాయిదా అయి ఉన్నది. కావున సదరు తేదీన పై నెంబరు దావాలో పై కోర్టు వారి ఎదుట ఉదయం 10 గంటల నుండి హాజరు కాగలందులకు మరియు 4వ, 5వ ప్రతివాద్లు ఆక్షేపణలు తెల్పుకొనవలసిందిగా ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.** అట్లు 4వ, 5వ ప్రతివాదులు హాజరు కాని ఎడల వార్ల పరోక్షమందు ఈ దావా తీర్మానం కాబడగలదని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

వాయిదా తేది: 18-01-2023

పి.నరశింహం,
భీమవరం, అడ్వకేట్, భీమవరం-2
05-01-23. సెల్: 98491 21863